పెద్దకథ

# ప్రత్యర్థులు



అల్లం రాజయ్య

బయట తనకోసం ఎదురుచూస్తున్నారు కాబోలు...

లోపల అనుచుకున్న టెన్షన్ - దేన్నైతే వొద్దను కొని దేనిపక్కనైతే నిలబడి దానికేసి చూడకూడ - దనుకున్నాడో? అదీ - ఎవరు గెలుస్తారు ఎన్నికలల్లో? తనుకాక మరెవరైనా గవర్నమెంటు ఫామ్‌చేస్తే... అనేకం కలెబడ్తాయి.

తనమీదికి ఏమేమి రాగలవో? తన చేతుల కంటెన... వొద్దు తనేం చెయ్యాలి? కొంచెం తలనొప్పి... దేశీయ, అంతర్జాతీయ [illegible] వేదికలు తనకనుకూలంగా లేదని చెప్తున్నాయి.

ఇంకో గంట ఎవరిని కలువకుంటే బావుండును. ఇక్కడే ఒంటరిగా కూచుంచే... బయటకు వెళ్ళి చీకట్లోకి చూస్తే కాసేపు తిరిగొస్తే.

మళ్ళీ మనుషులు చుట్టుముడుతారు. అవే గెలుపు ఓటముల మాటలు... దేశం యావత్తూ ఎన్నికల గొడువలతో ఉడికిపోతుంటే తనిక్కడ.

కిటికీ అద్దం కన్పించేలాగున పరధా లాగాడు. బయట గెస్టవుజు చుట్టూ వలయంగా నిలబడ్డ గార్డ్స్... తను ఆజన్మ ఖైదీయేనా? ఆ గదిలో కాసేపు పచారు చేసి కిటికీగుండా బయటకు చూశాడు. లోయంతా మసగ్గా చీకటి - కొండ మీదికి దారిపొడుగంతా లైట్లు...

చుట్టూ మబ్బులు కమ్మినట్టుగా వుంది. గ్లూమీగా వుంది... ఎప్పుడు లేనిది ఈ మునిమాపువేళ కళ్ళు మూతలుపడ్డాయి... అన్నీ లుప్తమై - ఒక్కడే దూరదేశం పారిపోయినట్టు - చరాచర ప్రపంచంలో తనకేమి పట్టలేనట్టు తనకు చెప్పరాని విశ్లేషించుకోలేని అదేమిటో తను అనుభవించని స్థితి అల్లకల్లోలమై చెట్లు వూగివూగి ఒక్కసారే నిశబ్దమైనట్టు తన మెదడు పని చేయడంలేదా?

సోఫా మీద కూర్చున్నాడు... కళ్ళు మూసుకున్నాడు. బట్టతల నిమురుకున్నాడు.

"ది డారెకెస్టు క్లౌడ్సు" అనే మబ్బులు, గుత్తులు, గుత్తులు, మట్టి తడిసిన కమ్మటి వాసన... ఉద్విగ్నతలో శరీరం వొనుకుతోంది.

బర్రిబాత పిల్లలు ఎగురుతున్నారు. మట్టి వూసుకుంటున్నారు. పలుచగా పేరిన ఇసుకమీద గీతలు గీస్తూ, కాలువలు తీస్తూ... రంకెలు వేస్తూ ఎడ్లు... జెలజెల... కోలాహలం - పిలుచుకునే కంఠాలు. మట్టిమీద పగడాల్లా ఎర్రెర్రగా ఆరుద్ర పురుగులు...

తను తప్పించుకున్నాడు జైలులాంటి ఇల్లు. ప్రహరీగోడ దాటి వీధిలోకి - హమ్మయ్య ఎంత బావుందో? పిచ్చగా పరుగెత్తాడు.

ఆడుకునే పిల్లలు ఆటలాపి తననే చూస్తున్నారు...

వాన వెలిసిన ఉదయం. మెత్తగా కాళ్ళకింద మట్టి. తను పిల్లల దగ్గర నిలుచున్నాడు. బిడియంగానా? దర్పంతోనా!

పిల్లలంతా నవ్వారు హేళనగావా - కలువుగోలుగానా! తనకు కోపం వచ్చింది... నీళ్ళల్లో దబెల్లున కూలబడ్డాడు నిరసనగాను - పిల్లల మీదనా, తనను బయటకు వెళ్ళనియ్యని తనవాళ్ళ మీదనా? పిల్లల ముఖాలల్లో భయం. తనను వెతుకుతూ పాలేర్లు ఉరికొచ్చారు... వాళ్ళ కళ్ళల్లో భయం.

"చిందొర! ఈ బురదల ఈవల కచ్చిండ్లా! బాంచెన్ పెద్దొరకు తెలిత్తె మమ్ముల తోలుపికుల గొడ్తడు... అయిపోయింది దొరా! తమరి బట్టలు ఖరాబు చేసుకున్నరు. మా ఈవుల పగిలినట్టే" తనను ఎత్తుకునే పాలేరు వొనుకుతూ.

"నేను రానుపో - ఆడుకుంట" తమ ఆ బురదబట్టలతోనే పరుగెత్తుతున్నాడు...

పిల్లలంతా తనతో పరుగెత్తి పట్టుకున్నారు.

పాలేరు తనను గొర్రె పిల్లలాగా భూజాలమీద ఎక్కించుకున్నాడు. తనను కొరికాడు, రక్కాడు, జుట్టు పీకాడు, గుద్దాడు, గింజుకున్నాడు చివరకు ఏడ్చాడు...

తన పెంపకపు తండ్రి ఇంటి వసారాలో ఉగ్రుడై చూస్తున్నాడు. ఆ కళ్ళు - ఆ కోపం సదా తనను వెంటాడాయి. ఎక్కడో లేలేత జ్ఞాపకాలను,

చిగురులు తొడిగిన చిన్నారి ఆకులను, మొగ్గలను మాడ్చి మసిబొగ్గు చేశాయి... సృజనాత్మకత నుంచి, మట్టి పరిమళం నుంచి, చెట్ల నుంచి, పిల్లలనుంచి, మనుషుల నుంచి అట్లా తను బలవంతంగా వేరు చేయబడ్డాడు.

తనను సదా కనిపెట్టుకొని వుండి - తనకు చదువు చెప్పడానికి ఆ మరునాటినుండే పంతులును ఏర్పాటుచేశారు.

"సుద్దరాళ్ళ పిల్లలతో ఆడవద్దు. నువ్వు చదువుకోవాలినాన్న' అమ్మకాని అమ్మ పెంపుడు అమ్మ

తను అమ్మ ముఖంలోకి చూడలేదు. చప్పుడు చెయ్యలేదు.

"చదువుకుంటే నువ్వు ఈ జమీ చూసుకుంటవ్. ఈ పట్టెకుపట్టె బాలుకదారువైతవ్"

"నాకొద్దు - వద్దంటే వద్దు" అరిచాడు కాళ్లు నేలకేసి కొట్టాడు.

చిన్నారి వయసులోనే తన సుఖదుఃఖాలు తెలిసిన కన్నతల్లి, తండ్రి నుంచి వేరుచేయబడి జమిందారులు ఆస్తుల రక్షణ కోసం తర్ఫీదు చేయబడినాడా?

ఎంత విశాదం. అప్పటినుండి ఇప్పటిదాకా తను అదేపని చేస్తున్నట్టా.

ఎండకాలం - మేడపైనుంచి చూస్తే బజార్లల్లో పిల్లలు దుమ్ము రేగకొడుతూ గోలీలు, చిర్రగోనెలు ఆడుతుంటే తను సంస్కృతం, ఉర్దూ చదువాలి. తనకు ఆ ఆటలు కావాలి. ఆ పిల్లలతో కలువాలి తన చిన్నారి మెదడునిండా అవే కలలు - అవే ఊహలు.

తొలిచి తొలిచి - కళ్ళు మూసుకొని చూస్తే ఆ ముసలి చింతచెట్టు, దాని కొమ్మలు, తానెప్పుడు ఎక్కజాలని, తనలోపల అవమానాన్ని, న్యూనతా భావాన్ని అధికంచేస్తూ ఆ చెట్టు ఎక్కిఆడే పిల్లలు. తన అహాన్ని గాయపర్చిన చెట్టు తను పాలేర్ల భుజాలమీద నుంచి కన్నీటితో చూసిన చింతచెట్టు...

తను అనేక సోపానాలెక్కి అత్యున్నత సింహాసనం ఎక్కికూర్చున్నా తగ్గని మంటను ఎగదోసిన చింతచెట్టు...

అనేకమార్లు తను ఆ బంధీఖానా నుంచి ఆ విసుగునింపే చదువుల నుంచి పారిపోయాడు. పిల్లల దగ్గరికి పిల్లలు తనను తమలో కలువుకోలేదు. తమతో ఆడుకోనియ్యలేదు. తన ఒంటినిండా గుడ్డలు, ఎర్రతోలు దేహం. బట్టలు చూసో బ్రాహ్మడనో, దొర కొడుకనో దూరం జరిగేవాళ్ళు. దూరముంచేవాళ్ళు. ఇదొకరకం అంటరానితనం.

కాని తను రాత్రి పగలు ఆ పిల్లలతో కలవడమెలాగా అని ఆలోచించేవాడు... ఇవ్వాళ్ల రకరకాల మనుషులతో ఎట్లా వ్యవహరించాలో ఆలోచించినట్టే - చివరకు ఎత్తులు వేసైనా.

అడ్డంకులేమిటో తెలిసేవికాదు. ఇప్పటికైనా తెలిసిందా? ఎన్నితరాల నుండి, ఎన్ని పొరల నుండి మనుషులు వేరైపోయారో? ముట్టుకున్నదల్లా కరిగిపోయినట్టు... తను ఎంత పరుగెత్తి, ఎంత రాసుక పూసుక తిరిగినా తను మందిలో కలువలేదు. ఎవరితో కలువలేదు. ఇదిగో - మంచుపర్వాతల అడుగున గడ్డకట్టిన...

తను ఆడలేదు. పాడలేదు. మట్టిలో పొర్లలేదు. ఈతకొట్టలేదు. ఎవరిని తన్నలేదు. తన్నులు తినలేదు. గొంతుచిరిగేలా ఏడ్వలేదు. అరువలేదు. తన సమస్త ఎక్సుపోజర్‌ను వ్యక్తీకరణను ఎవరో చదువు పేరన, జమిందారీ పేరుమీద క్రమబద్దీకరించి

అవ్వన్నీ తనకు కలలు మాత్రమే... కొందరికి కలలు సృజనాత్మకతకు - ప్రేరకాలుగా పనిచేస్తాయి. కాని తనను కలలు లోలోపలికి కుచించుక, ముడుచుకపోయేవానిలాగా చేశాయి.

ఒకే పరిసరాల్లో, ఒకే ఊళ్ళో పుట్టిన మనుషులు ఎన్నో కులాలుగా, దేశం నిండా మతాలుగా, జాతులుగా చీలిపోయి, కోటానుకోట్ల జనం అనుభవాలతో కూడా విడివిడిగానే వున్నారా? తను ఢిల్లీలో ఎన్నటికి లీనంకాలేదు... ఎవ్వడొచ్చారో? ఎట్లా వొచ్చారో? ఆర్యులు ఈ దేశ ప్రజలతో కలువలేదు. తనకు దేశం లేదా? తను మనుషుల్లో కలువనే లేదా? కలువజాలడా? కాదు తను కలువకుండా పెంచబడ్డాడు. తర్ఫీదు చేయబడనాడు. ఇదిపైకి కనిపించని ఒక దారుణ హింసాకాండ.

వరంగల్ వీధుల్లో ఆర్య సమాజీయులు తుర్కల ఆగడాలకు వ్యతిరేకంగా ఊరేగింపు తీస్తే - తన మిత్రులు అందులో కలిసి నినాదిస్తే తను దూరంగా నిలబడి చూసిండు.

"వాళ్ళతో పోకండి, ఆర్యసమాజం వాళ్ళతో మాట్లాడకండి. వాళ్ళు ఖతర్‌నాక్ మనుషులు..." తన ఉత్తేజం, యువకరక్తం అట్లా నిరోధించబడి, భయ పెట్టబడి...

చిన్ననాటి పిల్లలను గుర్తుకుతెచ్చుకోవడానికి ప్రయత్నం చేశాడు... ఆ ముఖాలేవి గుర్తుకురావడంలేదు. పైగా డిస్టబ్బయిన స్థితిలో, జ్ఞాపకాలన్ని చిందరవందరగా, చెరువులో అలలు లేచినట్టుగా...

విషాదమో దుఃఖమో...గొంతు బరువెక్కినట్టుగా...శరీరంలో బరువు. ఇది ఎలాంటి దుఃఖంకి ఘనీభవించిన ఒంటరితనవు దుఃఖమా? ఈ జ్ఞాపకాల నుంచి తప్పకోవాలి...

ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఓడిపోతే ...ఢిల్లీ నిండా ఏ పార్టీలో వున్న తనలాంటి మనుషులే. ఎత్తుకు పై ఎత్తులు... కలువని ఓడిపోయిన మనుషులు ఎవరికి తెలుసు? కలిసిన జనం అడవుల్లో, పొలాలల్లో, పల్లెటూర్లలో- అరకలు దున్నుతూ, ఆవుల మేపుతో మానవుని ప్రవర్తన ఎంత చిత్రమైంది? ఇదేదో రాయాలి? ఎందుకు రాయాలి?

అతని మనసులో 'వేయివడగల్లోని' పసరిక మెదులుతుండగా తలుపు తీశాడు. బయటి భక్తుల హోరు... గాలి మోత కలిసి...కొంచెం ఉడుకుగాలి.



**షరా మామూలు**

అనగనగా అందమైన ఓ యువ జంట. యువ జంటలో ఒకరు అదృష్టవశాత్తు తారాపథానికి దూసుకెళ్ళారు. అక్కడి తళుకుబెళుకులతో అర్షద్ వార్సికి నమ్రతా శిరోద్కర్ అనే సుందరాంగితో కొంచం ఎక్కువగానే స్నేహంగా వున్నారు. నిశ్చితార్థం కూడా అయిన అర్షద్ ప్రియురాలు మారియా అతగాడి విచ్చలవిడితనం భరించలేక అతన్ని విడిచి వెళ్ళిపోయింది.

చిత్రమైన గొంతుల మేళవింపు... ఎన్ని ధ్వనుల మేళవింపు...

ఏడున్నర...మెట్ల కింది నుంచి వాలుగా వున్న. దారి పొడుగూత సాయుధ గార్డు... బయట చాలా కార్లు ఆగి వున్నాయి. పరిచితమైన ఖద్దరు బట్టల మనుషులు అటీటు తిరుగుతున్నారు. వాళ్లంతా తనకోసమే ఎదురు చూస్తున్నట్టు కలవెలవడ్డారు. ఏమి కాదనుకున్న-ఎందుకు పనికి రావనుకున్న... నువ్వు వాళ్లందరికి కావాలి... మళ్లీ అధికారవు నషా...

పొడుగాటి వరండాలోని ఎవరో వొచ్చి-కాశయ్య వొచ్చాడని చెప్పాడు.

పొడుగాటి వేటింగు హాల్లో పచారు చేస్తుండగా వంటాయనవొచ్చి...

కాఫీ తెచ్చాడు. సోఫాలో కూర్చుంది కాఫీ తాగాడు.

కాశయ్య వినయం నటించకుండా వొచ్చి కూర్చున్నాడు. బహుశా ఇప్పడది అవసరం లేదనా?...

● ● ● ● ● ● ● ● ● ●

## ఎడారిలో, హోరుగాలిలో విలపించినట్టు మేఘాలు

● ● ● ● ● ● ● ● ● ●


"బాగా అలసిపోయినట్టున్నారు" కాశయ్య.

అదే మాడిపోయిన ముఖం. జీవితం పొడుగుతా ఆ ముఖంతో ఎంత యాతనపడ్డాడో? ఆ ముఖం దేనికి ఇండెక్సు. ముప్పయ్ అయిదేండ్ల నుండి చూస్తున్నాడు... డబ్బు వ్యవహారాల శాఖ మంత్రి–ఇంకనైనా రెస్టు తీసుకోడు. తీసుకుంటే ఏం చేయాలి? తనో మరి...తనకన్నా ఇతనిది పెద్ద యాతనా?

కాశయ్య నాణేలు గలగలలాడినట్టు కంచు కంఠంతో ఏదో చెప్తున్నాడు. అవ్వన్ని వేనవేలసార్లు విన్నవే. కొత్త మాటలెక్కన్నుంచి వొస్తాయి. మాటలు పుట్టే చోట తాముంటే కదా! ఎవడో ఎంగిలి చేసిన మాటలు. మాటలకు ఎంగిలేమిటి?

మళ్లీ పెళ్లగించిన శకలాల్లోకి–తను అప్పుడేం చదువుతున్నాడు. నాలుగా, అయిదా? యస్. అప్పుడే తను అనివార్యంగా మరో పక్కకు నిలుచున్నాడు. పిల్లల మీద కసి, నవ్వు మీద కసి, ఆటల మీద కసి, అందరి మీద కసి. తన ముఖంలో శ్రావణమేఘాలు కమ్మిందప్పుడే...తన అంతరంగంలో చీకటి మూగిందప్పుడే...అన్ని మూసుకపోయి. ..మిగిలింది పుస్తకాలు. చదువు... తన్ను తాను తన చుట్టు రకరకాలుగా మారుతూ తనను అపహాస్యం చేసే ప్రకృతిని మరిచిపోయేందుకు. తను చదివేవాడు. ఒక ఉన్మాదంతో బిగ్గరగా చదివేవాడు. లోలోపల జీరబోయే కంఠాన్ని...

క్లాసులో ఫస్టు– ఉపాధ్యాయులు మెచ్చుకుంటే పిల్లలు వెక్కిరించేవారు. రకరకాల పేర్లు పెట్టి పిలిచేవారు. ఉక్రోషంతో మరింత చదివేవాడు. కాని వాళ్లు వెక్కిరించడానికి వాడిన మాటలు రాత్రిళ్లు మారుమోగేవి. ఎవరికి చెప్పకోవాలి. 'పొట్టోడు పంది మొఖం' ఈ మాటలు ఎంత బాధించాయో ఆ మాటలన్న పిల్లలెవరికీ తెలియదు. వాళ్లు అలాంటి మాటలు అనుకునేవాళ్లు, తన్నుకునేవాళ్లు. మరో నిమిషంలో ఒకరి భుజాల మీద మరొకరు చేతులేసుకుని నవ్వుకునేవాళ్లు.




కాని తనో ఆ మాటలన్ని మూటగట్టుకొని–ఆ మాటలు జీవితాంతం వెంటాడాయి. తన బతుకులో రాజీ లేనే లేదు. యుద్ధంలో ఆవలి పక్కన నిర్దాక్షిణ్యంగా నిలబెట్టబడ్డాడు. యుద్ధం అప్పుడే ఆరంభమైందా? యస్. నేను మనుషులనెందుకు ప్రేమించాలి? తనకు మనుషులు ద్వేషాన్ని మాత్రమే పంచారు. వాళ్లు మాతర సమస్త ఉద్రేకాలను కలిసి అనుభవించారు. ఒకరి నుండి మరొకరు యిచ్చిపుచ్చుకున్నారు.

"మనకు ఇరవై నుండి ముప్పయ్ సీట్లు ఆంధ్రాలో ఖాయంగా వొస్తాయి". కాశయ్య ఆఖరి మాటగా చెప్పాడు కొంచెం గొంతు పెంచి

"ఔనా!" అన్నాడు దేనికి ఔనో? కాశయ్యకు అర్థం కాలేదు. వంటాయన మళ్లీ కాఫీ తెచ్చాడు... కాశయ్య. కాఫీ తీసుకున్నాడు. లోపటిదంతా తుడి చేసి–లేచి నిలబడి బయటకు చూస్తూ "రెడ్డివొచ్చాడా?" అన్నాడు

"లేదు..." కాశయ్య ఆ పేరు తనకిష్టం లేనట్టుగా తెలియవద్దనుకున్నా– కంఠంలో.

"మనవాళ్లు" కాశయ్య వసిగి కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టి మీరు టెన్షన్‌లో వున్నారు. ఈ వయసులో మంచిది కాదు. ఉత్తర ప్రాంతంలో తిరిగి తిరిగి వొచ్చారు... అన్నింటికి ఏడుకొండల వాడే వున్నాడు. మనం చేసేది చేస్తాం. లేవండి. దైవ దర్శనానికి బయలుదేరుదాం" కాశయ్య లేచాడు.

అదేమి విన్పించుకోకుండా బయటకు నడిచారు... కాశయ్య అనుసరించాడు... కాళ్లు మెలికలు తిరుగుతున్నాయి. ఏ స్థితిలో వున్న మనిషైనా నడక చూసి చెప్పవచ్చంటారు.

దేవాలయ అధికారి సెక్యూరిటీ బృందం కంగారుపడ్డారు.

"గుళ్లో ఇంకా ఏర్పాట్లు పూర్తి కాలేదు సార్" అధికారి గొణుగుతున్నాడు...

అదేమి పట్టించుకోకుండా ఒకటి రెండు మూడు పద్మావతి గెస్ట్‌వుసుల నుండి నడుస్తున్నాడు. బూట్లు టకటకలాడాయి. ఉరుకులు పరుగులు–హడావిడి – కారువొచ్చి నిలుచున్నది. దారిలోని భక్తులను హడావిడిగా తరిమికొట్టారు. పైలెట్ జేబుల బుర్ బుర్‌లు...

"నో– కాలి నడకనే వొస్తాను" కారు ఎక్కడానికి నిరాకరించాడు. అచ్చం చిన్నప్పటి పిల్లవాని లాగానే.

రాజకీయ నాయకులు, అధికారులు బతిమిలాడారు. తప్పటిలాగానే – అతన్ని అతని యిష్టానికి వ్యతిరేకంగా కారులో ఎక్కించారు...

ఎక్కి కూర్చున్న తరువాత ఏమనుకున్నాడో యేమో? విసుగ్గా డోరి తెరిచి కిందికి దిగాడు.

కాశయ్య పరుగెత్తుకొచ్చి "మద్రాసు దగ్గర – ఎల్‌టిటి – అదిగాక తిరుపతి నక్సలైటు ఎఫెక్టెడు ఏరియానే. మీకు అన్నీ తెలుసు" అదే తడిలేని గొంతు.

"లేదు నేను నడుస్తాను."

పూనకం వొచ్చినట్టుగా గర్భగుడికేసి నడుస్తునానడు.

చల్లటి గాలి.. బయట భక్తుల సందోహం.

ఒక్క పెట్టున తుఫాను కమ్మినట్టు – భక్తులను తోలేస్తున్నారు. గుడి మెట్ల మీద సాయుధ పోలీసులు పొజిషను తీసుకున్నారు...

బారులు తీరిన స్టెన్‌గన్నులు పట్టుకున్న సాయుధ గార్డు పహారాలో – బాడీగార్డు వెంటరాగా – గర్భగుడిని చేరుకున్నాడు... పైనుంచి గుడికేసి చూశాడు... అంతా పోలీసుల మయం – భక్తులెవరు లేకుండా – ఆడనియ్యరు, అడుగెయ్యనియ్యరు – చిన్నప్పటి పొలేర్లలాగే –

కాని తనకు భక్తిపారవశ్యంతో వున్న ఆ భక్తుల్లో కలిసి – మనుషుల్లో కలిసి... కాన ఇతనకా అదృష్టం లేదు. తను ఎప్పుడో మనుషుల నుండి విడివడ్డాడు. తను మనుషులను కలువడనాఇకి ఎంత దగ్గరికి పోతే వాళ్ళు అంతదూరం పారిపోతారు. లేపోతే తరుముతారు. తను అంటరానివాడు – తననెవరు తాకరు. కావలించుకోరు. తాకుతే మాడిపోతారు. కావలించుకుంటే... అందుకే తనకు కలి – కోపం...

కాశయ్య మళ్లీ అందుకున్నాడు...

"బొంబాయి నుండి డబ్బు సంచులు దిగాయి. రెడ్డి దివాన్‌ను కల్పినాడట".

ఒకసారి దిగుతున్న మెట్లమీద ఆగి కాశయ్య ముఖంలోకి చూశాడు. ఎందుకో జుగుప్స కలిగింది. వెలపరం, రోత కలిగాయి. తనకన్నీ తెలుసు. ఎవడేం చేస్తున్నాడో? తనకు తెలిసినట్టుగా మరెవరికి తెలియదు... ఎవని అంతరంగంలో ఏకుట్ర రూపం పొందుతున్నదో? అందరికన్నా ముందే తనకు తెలుస్తుంది. ఈ విద్యలో తను తర్ఫీదు చేయబడ్డాడు...

"ఈసారి ప్రజాభిప్రాయం మీద అనేక ఊహాగానాలు – విదేశీ పత్రికలన్నీ మనకు మెజారిటీ

రాదని రాస్తున్నాయి..."

"అదేదో తెలిసి- తెలియనట్టే.. ఈ సంక్షోభం. అంతా అదే"

ప్రజాభిప్రాయం అంటే ప్రజల అభిప్రాయం కాదు. అది కూడా ఉత్త ఫార్సు. గోబెల్ ప్రచారం. ఒక్కటి నిజం... విదేశాలకు... ఇంకా ఇంకా తలుపులు తెరువబడాలి... ఎవరినిష్టం వచ్చినట్టు వాడు దోచుకుదోవాలి... అస్థిర ప్రభుత్వాలుండాలి. నామ్‌కేవాస్తే గవర్నమెంట్లు –

కలలో నడిచినట్టుగా ఒక్కొక్క మెట్టు కిందికి దిగి – గర్భగుడిని చేరుకున్నాడు... పూజారులు హడావిడి పడుతున్నారు. తనెవరిని చూడదలచు కోలేదు. ఏ మాటలు వినదలచుకోలేదు... సర్వేం ద్రియాలు పట్టు తప్పతున్నాయి కనుక వాటిని అదుపులో పెట్టాలి... వెంకటేశ్వరుని విగ్రహం ముందు ముకుళిత హస్తాలతో నిలుచున్నాడు... చేతులు వొణుకుతున్నాయి. కాళ్ళు వొణుకుతు న్నాయి... మూర్తి కన్పించడం లేదు. చుట్టూ ఉన్నదంతా లుప్తమైపోతోంది... సన్నాయి పాట, వాయిద్యాల మోత.

మొదటి కొడుకు రెండేళ్ళ వయస్సప్పుడు పుట్టు వెంట్రుకలు తీయడానికి భార్యతో కలిసి వొచ్చిన.... లైనులో – తోసుకుని – ఒకేఒక నిమిషం – ఆ తరువాత చాలామదితో చాలాసార్లు వొచ్చాడు... మొదటిసారి ఆ ఉద్విగ్నత. పెళ్లగించుకుని పొరల లోంచి పొగలాగా – పూజారులు ఏదో చేస్తున్నారు. పొగలు రేగే మేఘాలు – భార్య ప్రియురాలు... పొగలు రేగే మేఘాలకు తేమ గాలి సోకి – లోప లిదంతా ముద్దై – నీరై ద్రవించినట్టు... తనెవరిని చేతులు జోడించినట్టు...

అదేమిటో తెలియకుండానే ఒకానొక వింత స్థితిలో గుడి బయటకు నడిచాడు – పెను గాలులు వీచి మేఘాలు చెల్లాచెదురైపోయి. ఎడారి ఒక్కటే హోరుగాలిలో విలపించినట్టు – వొట్టిపోయిన మేఘాలు. ఎప్పుడు తడిగాని నేల –

"కాస్సేపు ఒంటరిగా మెట్లమీద కూర్చోవాలని వుంది" వింత గొంతుతో అరిచాడా? కాదు చెప్పాడు.

కాశయ్య కొంచెం ఎడంగా నిలుచున్నాడు. సాయుధ గార్డు మెట్లమీద నిలుచున్నారు.

మెట్లమీద కూలబడ్డాడు. కాళ్లు వంగలేదు. చుట్టూ అనేక కళ్ల నిఘా – తుపాకులు ఎక్కు పెట్టి. ఎంత అభద్రత?

"ఆర్య సమాజీయులను కలువద్దు – వాళ్లు ఖతర్‌నాక్" – తన పెంపుడు తండ్రి భయం నూరిపోశాడు. దేన్నికైతే బతుకంతా భయపడ్డాడో? ఏదైతే ఖతర్‌నాక్ అనుకున్నాడో? తన బతుకే అందరికన్నా ఖతర్‌నాకయ్యిపోయింది...

కళ్లు మూసుకున్నాడు... ఎన్నెన్నో చిత్రాలు, మాటలు పోటెత్తుతున్నాయి.

అధికారులు, రాజకీయ నాయకులు కొంచెం దూరంలో గుసగుసలాడుతున్నారు... ఆందోళన పడుతున్నారు.

అత్యంత ప్రధానమైన వ్యక్తి జనసమ్మర్దం గల ప్రదేశంలో అంత సేపు కూర్చోవటమా? జమిందారు కొడుకు బురదలో ఆడటమా?

దూరంగా భక్తుల మాటలు రొదగా –

లోలోపల వొరుసుకుని, వొత్తుకుని మాటలు కూలబడ్డచోట – భీమ్‌సేన్ జోషి భైరవి ఆలాపిస్తు న్నాడు... పై పొరలు తొలుచుకుని లోపల కరిగి కరిగి – ఔను....

కళ్లు తెరువలేదు... వరుస క్రమం లేని చిత్రాలు, మాటలు, దృశ్యాలు –

సంశయపడుతూనే అధికారొకడు చప్పుడు కాకుండా అతి వినయంగా మెట్లు దిగి

"రెడ్డిగారొచ్చారు?" గొనిగాడు.

"తర్వాత కలుస్తానని చెప్పు".

మౌనం – సైగలు.....


"ప్రాబులమ్..."

మాట పూర్తికాకముందే చిరాగ్గా లేచాడు... అన్నీ ప్రాబలమే. ఎవరు పెట్టిన నియమాలివీ? ఏవీ నా చేతుల లేకుండానే – అన్నీ తన చేతుల్లోనే వున్నట్టు – చక్రం తనే తిప్పతున్నట్టు – చిత్రం దేశాన్ని పిలకపట్టి ఆడిస్తానంటారు. పావులు కదు పుతున్నానంటారు. ఢిల్లీ నుంచి గల్లీదాకా... కాని... పదినిమిషాలు తన యిష్టమొచ్చినట్టు యిష్టమొ చ్చిన చోట గడుప వీలుకాదు. ఈ సాలెగూటిలోకి రమ్మని తనను ఆహ్వానించిందెవరు? బలవంతం చేసిందెవరు? తనే వొచ్చాడు. ఎందుకొచ్చాడు? ఎక్కడ ఉండలేక వొచ్చాడు. తను వొచ్చాడా? సచ్చాడా? ముల్లె – మూట సద్దుకుని ఈ పరుగు పందేనికి గుడ్‌బై కొట్టేసి.... అట్లా సాధ్యమా? హత్య – బలాబలాల పెనుగులాట... ఎంతకూ వీడని చిక్కుముడి – ... ఇప్పడే కావాలి తను... అంతర్జాతీయ పెట్టుబడి, జాతీయ కట్టుబడి – లోలోపల కూడబలుక్కొని – క్కొని... మళ్లీ బంతి కొట్టిన చోటికే వచ్చింది... తను ఇలాంటి స్థితిలో తప్ప బతుకలేదు. బయటి మనుషుల ప్రపంచం తనకు లేదు – ఆ ప్రపంచం తన వూళ్ళో తన స్నేహితుల ప్రపంచం. పంటల ప్రపంచం – ఉత్పత్తి ప్రపంచం... తన... క్లాసుమేటు... తనను వెక్కిరించిన... క్లాసుమేటు – ఏమన్నడు – "దేశానికి రాజైనవట గద – మనూరికి మంచినీళ్లు లేవు తెప్పిస్తవా?" అదే వెక్కిరింత – "లెక్కల్లో వందకు వంద మార్కులు తెచ్చుకున్నవ్‌గని – చింత చెట్టెక్కి చింతకాయలు కోస్తవా?"....

తను సర్వే చేయించాడు. బడ్జెట్లు – సర్వేలు... తనను వెక్కిరించిన ఊరికి నీళ్లు ఎందుకు తేవాలి?... రావు ఒరే.. రానేరావు నీళ్లు...

నడుస్తున్నాడు మెట్లమీదుగా... "నా కొడుకువి అరిగోష బుచ్చుకుంటన్నవ్ – నువ్వు కలంపుల్ల బట్టి ఒక్క గీత బెడితే – జైల్లనుంచి మావోడు ఈతలికొస్తడు" ఒక ముసలయ్య దీనంగా...

"జైల్లోనుండి క్షమాభిక్షబెట్టి నువ్వేంది. తీసేది. ఇదిగో వొచ్చిన... మరింత నీ రక్షణ చూసుకో..." వాడు మీసాలవాడు.




కొంచెం గుబులనిపించింది... ఎవడైనా వాకన్న స్వేచ్ఛగా ఎందుకుండాలి? తను స్వేచ్ఛను భరిం చలేడు. ఆనందాన్ని భరించలేడు... ఏ అడవిలో ఆదివాసి నవ్వినా – తన గుండెలో కలుక్కుమం టుంది... గత ఇరవై సంవత్సరాలుగా ఆదివాసి నవ్వులన్నింటిని కంట్రోలు చేసేది తనే – అతని ముఖం కొంచెం వికృతమైపోతూ వుంది.

యస్ – వాడు ఆదివాసి నాయకుడయ్యాడు. తను ఇక్కడ నాయకుడయ్యాడు. వాడు మనుష లను వెతుక్కుంటూ మనుషును – కుప్పచేస్తూ – తను... ఒకే వూరినుంచి ... వొచ్చిన వాళ్లిద్దరు ఒక ప్రభుత్వం నడిపేది. మరొకడు దాన్ని కూల్చడానికి ఉద్యమం నడిపే నాయకుడు...

తను వెక్కివెక్కి ఏడ్చి – బలిపెట్టుకున్న ... తన జీవితాన్ని తను తనలో తానే హింసపడి – పడి – పడకుండానే...

— మళ్లీ వచ్చే సంచికలో